శుక్రవారం 1-6

"Zamin Ryot", Nellore.

A National Kisan Weekly.

R. No. M. 3152.

జమీన్‌రైతు

సంపుటం 14
సంచిక 2

శుక్రవారము : నెల్లూరు : 8—1—43

సంపాదకుడు:
నెల్లూరు వెంకట్రామానాయుడు.

రంధ్రాన్వేషి

— హాలికుడు —

వాహినీవారు తమభక్త పోతనను - మొన్నటి [illegible]వం కమ్మటి శేసిటెవిందుతో మదరాసు - ప్యా[illegible]గాలో 'ప్రివ్యూ' చూపించారు.

ఈచిత్రం వారిచిత్రాలలో తలమానికం, కథా[illegible]న్ని వేశం - చిత్రనిర్మాణం - నటనలలో ఇంత [illegible]గ్గదీరినది వారిపటాలలోనేకాదు తెలుగుచిత్రా[illegible]లో గూడ అరుదు అనవచ్చు. విశ్వమోహిని [illegible]ర్వాత యింత హాయినిగూర్చిన ఫిలిం మరియొ[illegible]టి నాకు కనబడలేదు.

[illegible]ర్మాణం:

కథావస్తువు: వేమూరువారి భాగవతానికి లేవ[illegible]ప్రయిమాళ్ళయ్యగారు వ్రాసిన ఉపోద్ఘాతంనుండి [illegible]లాభాగం గ్రహింపబడినట్లున్నది. సముద్రాల [illegible]రు యిచ్చినకథను రామనాథం తెరకు అనువు[illegible] దిద్దినారు. అంటే సినేరియో - క్యామరా [illegible]మనాథంగారిది.

చిత్రనిర్మాణం: ఆద్యంతాలు సజీవంగా వు[illegible]ది. శ్రీనాథ పోతనలు కథకు రెండు వూపిరి[illegible]త్తులు [illegible]మువుద్దీలుగా కడవరకునడచి ఒకరి[illegible]మకొంటూ వచ్చినారు. పోతన [illegible]పాత్ర పోతనకుభిన్నమై పోతనపా[illegible]త్రకంగావుండి యిద్దరిఅంతరాన్ని [illegible]ంచింది. స్త్రీ పాత్రలు కథకు అవ[illegible] వుండి శోభించినవి. చిన్నలక్ష్మి [illegible]ంతా శోభావంతమై - చిత్రి[illegible]ట్టుకొమ్మఅయింది.

[illegible]గా ప్రత్యక్షమౌతూ పోతనకు [illegible]అయికోడం - దైవభక్తులకు - చిన్న[illegible]కి వచ్చినా శిల్పాన్నిమాత్రం కుంటు

[illegible]సంకర్షరింబు" అనే పద్యాన్ని [illegible]గించడం పోతనఆధ్యాత్మికగొప్పను [illegible]వితఘనతను దుమ్ములో కలుపుతు[illegible]మును 500 ఏండ్లనాటి కలికాలపు [illegible]దృష్టితో చూస్తే యీమాహాత్మ్యాలు [illegible] దీన్ని ఒక భక్తపురాణంక్రిందకు [illegible] ఆనాచిత్యదోషానికి పాల్పడదు. ఈ [illegible]యా దృక్పథంతోనే విమర్శించాల

[illegible]ని ప్రవేశం ఫిలిముకు కీడశేటం. అది [illegible]. మేడాలోపల్లూ ఒకస్త్రీని వర్ణం[illegible]పాటకం వ్రాసిన శ్రీనాథుడికి యిది [illegible] ఆమెను చిత్రకారునికి "హో[illegible]" [illegible]వబట్టడం అసహ్యంగా వుండినది.

ఇక సర్వజ్ఞుని ఆస్థానప్రవేశం - రామణీయక స్త్రీజనస్వాగతం - కళాపూర్ణంగా ఆనందవిహ్వలులు చేస్తున్నవి. ఆ తర్వాత భోగిని విలాసనృత్యం మధురతరదృశ్యం! కుంకర్ణి గారి నవ్యపోకడలను పూర్వ నృత్యంలో కలిపి రామణీయకంగా నటించింది భోగిని. (నటించింది ఎవరో?)

వాహినివారి 'పోతన' (రెవ్యూ)

ఫిలింలో ఒక రౌడీని ప్రవేశపెట్టినారు. యితడు కథకు ఒక ముఖ్యాంగంగా వుండినా చివరవరకు పేరు తెలియకుండా పోవడం పాపం అతడి (నటకుడు గారు) దురదృష్టం. ఈభూమిక చాల విలక్షణంగా నడిచినది. నటకుడుగూడ స్వైరవిహారాన్ని - దౌష్ట్యాన్ని బాగా ప్రదర్శించాడు. పంజేమాతరంలో రాజాబహదూర్ వలె ఇది ఒక నవ్యసృష్టి.

దీనిలో ఒక చిన్నలోపం: శ్రీనాథుడు అలిగి కూతురును తీసుకొనిపోయిన నాటిరాత్రి రౌడీని హనుమంతుడు శిక్షిస్తాడు. తిరిగి శ్రీనాథుడు - ఎన్నోదినాలకు - ఎవరుగాని పిలువకుండానే కూతురుని వెంటబెట్టుకొనివచ్చినతర్వాత గ్రామస్థులు రౌడీని తీసుకొనివచ్చినట్లు - వాడు 'నిన్న రేత్రి' 'యిది జరిగినట్లు' అనడంమాత్రం ఎడిటింగు లోపమంటే బాగుంటుందేమో!

పోతన యింటబయట బ్రాహ్మణత్వం [illegible] కం కాక, కాపుకుటుంబంమాదిరె వున్నది. దీనికి తోడు మల్లనవేషం - చేష్టలు [illegible] న్ని చూపినవి. హాలికులైన శ్రీ [illegible] ఎన్ని లేవు? వాటిలో తానికే బ్రాహ్మణవాతావరణం యిక్కడ ప్రదర్శితం కాకపోవడం నిర్మాణంలో ఒక స్వల్పలోపం.

పోతన భక్త్యావేశంతో పొంగి - [illegible] పారవశ్యంతో పాడిన పాటలో చిన్నకూతురు కలుసుకొని పాడటం అసహజం! అప్పుడే పుట్టిన ఈపాటను ఇంతకుముందు బిడ్డకు చెప్పడం ఎట్లా సాధ్యం? ఒక బోధంగా పాడటం అంతకుముందే అసాధ్యం.

చిత్రంలో మల్లన వీవిషయంలోగాని పోతనకు తగిన కొడుకనిపించుకోలేదు. ఇక శ్రీనాథునికి ప్రతిగా ఎద్దులులేకుండా నాగలిసాగించడం ఇతనికి సాధ్యమైందికాదేమో; దీన్ని పోతనచేతనే చేయించి, "బాలరసాలసాల" పద్యం ఆయనచేతనే చదివిస్తే బాగుండేది. అంకితం యివ్వదారిద్ర్యాన్ని బాధపడని చీటికిమాటికి కోపబడే మల్లనకు కావ్యకన్యకను కూళలకివ్వడం తప్పుగా తోచివుంటుందా?

"ఇమ్మను జేశ్వరాధములకిచ్చి" అనే పోతన పద్యాన్ని రాజాచేత పలికించడం బాగుంది!

"కాటుకకంటి నీరు చనుకట్టుపై బడ నేల ఏడ్చెదో" ఆ నైవేద్యం హృద్యంగా భావగర్భంగా చదువబడింది కాని ఆ భారతికి కన్నులేదంటే పోయిందిగానిచనుకట్టయినా చూపివుంటే బాగుండేది!

పోతనకు రాముడు ప్రత్యక్షమైనప్పుడల్లా సీతారాములు మాత్రమే కనుపిస్తారు. ఆడవులలో వానాకష్టాలు పడిన లక్ష్మణుని రాముడు ఎక్కడ దిగనాడినాడో తెలియలేదు. గ్రహణంవాడు పోతనకు సీతారాములు ప్రత్యక్షమైనా క్రింద పడచిప్పాం రాముడిదే కనబడుతుంది సీత భూమిమీద కాలూనా?

ఇటువంటి చిన్నలోపాలు వున్నా ఇవి కథాకత్తకేగాని, ఫిలిం అంతానికిగాని లోటుమగూర్చలేదు. ఫిలిం 16500 అడుగులైనా ప్రేక్షకుడు పొందే తన్మయత్వంవల్ల అతిత్వరగా జరిగిపోయినట్లుంటుంది.

దర్శకత్వంచేసిన కె. వి. రెడ్డిగారు - కథావస్తువును ఉజ్జీవింపజేయడంలో, చిత్రాన్ని కళాపూర్ణంగా సృష్టించడంలో మంచినేర్పును చూపినారు.

ఇందలి ఫోటోగ్రఫీ మృదువుగా ఇంపుగా వున్నది. చిన్నలక్ష్మి సూర్యోదయ సమయంలో పాడినపాటఘట్టం, హనుమంతుడు కనబడేదృశ్యం మనోహరంగావున్నవి.

(రెండ్లు సీనులు (ముఖ్యంగా హనుమంతుడు - రౌడీఘట్టం) పామరజనాన్ని ఆనందపరిచేందుకేనని పెద్దలకు విస్మయంతోమస్తున్నవి.

కళాగహనం బాగావున్నది. ఇక శేఖర్ గారి శిల్పం అన్నిటా ఎన్నదగినట్టున్నది. పోతన కిన్నెరాజనర్తనలు హృద్యమనోహరంగావున్నవి. రాజగృహం ఏ అజంతా ప్రాంగణమో అనిపించింది.


మాటలు: సముద్రాలవారి పాటలుదీనిప్రజ్ఞను చాటుతున్నవి. ఇంత హాయిగా, అర్థయుక్తంగా పలకటం చాలా అనడంటే అతిశయోక్తి గాదు. భాగవతాన్ని జీర్ణంచేసుకొని, భాగవతంవ్రాసిన పోతనమాదిరే వ్రాశారు - అంటే పోతనే మాట్లాడినాడా అనిపించింది. శ్రీనాథుడు ఇంటకేపిన ఈపాటను ప్రతిహరించడు పోతన వాడిన భాష తెలిపుత్నం. 'మల్లనదగ్గర హాలికేటు మని యిడి కంఢి కంఢి' అని తిప్పుకట్టడం సాగనుగా వున్నది.

శ్రీనాథుని భావకూడ ఇక్కడ ఒక ప్రత్యేకతను చాటుతున్నది. మల్లన భాష కడవరకు యూవనపు ఉద్రుతాన్ని వెదజల్లినది.

చిన్నలక్ష్మి శ్రీనాథుణ్ణి యింటికుమ్మం దగ్గర కలవంతుకొని రమ్మనడం - ముంకు జరగలోద్యో విషయ నిర్దేశంగా వున్నది. ఈమె ముద్దులొలికే మాటలే కథను నడుపుతూ వచ్చినవి.

చిత్రం ప్రారంభంలో టైటిల్సుకు బ్యాక్ గ్రౌండ్ నాగయ్యగారు "సర్వధర్మాన్ పరిత్యజ్య మామేకం శరణం వ్రజ" అన్న గీతాశ్లోకంతో ప్రారంభించి మరికొన్నిటి జదివి అల్లానే కథలోకిదిగి రాజపూజతో పోతనగా ప్రారంభించడం బాగున్నది.

— తరువాత 8.వ పేజీలో



ఈమె 'సుమంగళి'లో "[illegible]" అనే పాటతో [illegible]

[illegible] ఈ చిత్రంలోనే "[illegible]" అనే పాటలో భక్తిపారవశ్యాన్ని [illegible] ప్రదర్శించింది.

వాహినివారి పోతనలో మాలతి

సీజను డిపాజిట్లు

నూటికి సంవత్సరానికి వడ్డీరేటు రు 3—8—0 ల చొప్పున 4 మాసములు మొదలు 6 మాసాలవరకు తీసికొబడును.

వివరాలకు: ఆంధ్రా బ్యాంకు లిమిటెడ్, నెల్లూరు.

లండన్ లేఖ:

కార్మికపక్షం దిగజారిపోయింది

బ్రిటిష్ కమ్యూనిస్టుపార్టీ చర్చిల్ ప్రభుత్వాన్ని బలపరచే పక్షమైపోయింది

— సోదరి దీనా —

అక్స్‌ఫర్డు విశ్వవిద్యాలయంలో ఎం. ఏ. ఆనర్స్ ప్యాసుచేసింది. కళాశాలలో చదువుకొనే రోజులలోనే కార్మికోద్యమంలో పనిచేస్తూ వచ్చింది, నేటి భారతరైతాంగనాయకులు ఆచార్యరంగాగారితోపాటు ఈమెగారు 1937 లో భారతదేశంవచ్చి, భారత కిసాన్ వుద్యమ తీరును, భారత రాజకీయాలను స్వయంగా, సమగ్రంగా అవగాహన చేసుకొని, బ్రిటన్ వెళ్లి, అక్కడ భారతీయానుకూల ప్రచారం సాగించుతూన్న ఆంగ్లవనిత.

ఒక్క భారతీయానుకూల ప్రచారమేగాదు. పతిత ప్రజాస్వాతంత్ర్య సంఘటనోద్యమమును పెంపొందించుటకు నిరంతర కృషిచేస్తూ ప్రపంచ పతిత ప్రజావుద్యమాలన్నింటితో పరిచయం కల్గించుకొంటున్న విప్లవ వనిత.

(12-9-42 తేదిన ఒక ఆంధ్రకిసాన్ మిత్రునికి వ్రాసిన ఈవుత్తరం వారంరోజుల క్రిందటనే ఇక్కడ చేరింది)

ఆలేఖలోని భాగాలు

మీరాట కైలునుంచి విడుదలయ్యారనే సంతోషకరమైనవార్తనూ, భారతకిసాన్ ఉద్యమ వివరాలనూ తెలిపే మీ వుత్తరం చదివి ఉప్పొంగిపోయాను. జూలైలో వ్రాసిన మీ వుత్తరం సెప్టెంబరులో నాకు చేరింది. దాన్ని ఒకటికి రెండుసార్లు చదువుకొన్నాను. అందలి భాగాలనుఏ 'పామ్ డత్', 'నైస్మిత్' 'రెగ్ రేవాల్డ్స్' లకు పంపాను.

పామ్ డత్ లండన్‌లో, జర్నలిస్టు జీవితాన్ని అత్యుత్సాహంతో గడుపుతున్నాడు. అంతేగాదు అమెరికా, ఆఫ్రికా సేనలతో కాంటాక్టు పెట్టుకుంటున్నాడుకూడ.

నా సహచరులందరూ, దేశమంతటా చెల్లాచదరైపోయారు, కొద్దిమంది కమ్యూనిష్టు స్నేహితులు తప్ప. పాపం వీరంతా, రెండవరంగం కోరకు, వృథాగా, విఫలప్రయత్నాలు, ప్రచారం సాగించుతున్నారు.

చర్చిల్‌ను బలపరచడమే కమ్యూనిస్టుల కార్యక్రమం

భారత కమ్యూనిష్టుపార్టీని గురించి మీరు ఏమివ్రాశారో, సరీగా ఆలోచిస్తంగా, ఇక్కడి కమ్యూనిష్టుపార్టీని మేము విమర్శించుతున్నాం. అవస్య ఒకజిల్లా కమ్యూనిష్టుపార్టీ సభావేశముకు నేను హాజరైనా. ఆజిల్లా కమ్యూనిష్టు నాయకుడు ఇలా వుపన్యసించాడు:

"ఈనాడు మనందరకీ ప్రధాన సమస్య ఎంత కష్టనష్టాలకోర్చి యైనా జాతీయైక్యతను నిల్పుకోవటమే. చర్చిల్‌ప్రభుత్వాన్ని బలపరచమని కమ్యూనిస్టుపార్టీ చెప్పింది కాబట్టి మనం బలపరుస్తూండాలి. అంతకు వినా వేరు కార్యక్రమం, మార్గం మనకులేదు"

ఇంతా సోవియట్ రష్యాకే సేనకేయాలనువారి ప్రధానసిద్ధయఫలితం. బ్రిటన్ సహాయం కోరకు సోవియట్ రష్యా ఎదురుచూస్తోందని ఈవాదు. కాబట్టి బ్రిటిష్‌ప్రభుత్వాన్ని బలహీనపరుగరాదు చర్యలేవీ తీసుకోదు ఆపార్టీ. సోవియట్ యూనియన్‌కు సహాయంచేస్తామని మాటలు చెప్పుతూ......ఇన్న ప్రభుత్వదృష్టిని వెడమార్గాన పట్టించరాదు అని వారి కోరిక. ఇండియాలోగాని మరే వలసదేశాలలోగాని, జాతీయపోరాటం తీవ్రతరంచేస్తే, ఆ వ్యవహారాలతోనే చేతినిండా పనికల్గివుంటుంది. కావున అలాంటివేమిలు జరగకుండా చూచుట కనుగుణ్యంగా తన విధానాన్ని నిర్ణయించుకున్నది కమ్యూనిష్టుపార్టీ.

స్టాలిన్ పెడమార్గం!!

కమ్యూనిష్టులను హింసించటంలో సమకాలికులందరిలో అగ్రతాంబూలం పుచ్చుకొదగిన చాంగ్-కై-షేక్ ఒక ప్రక్క, తలచుకుంటే ఎంతటి ఘనకార్యాలైనా చేయగల్గు చర్చిల్ మరొకప్రక్క...వీరిస్నేహం, చెలిమితో వింత మనిషి ఐపోయాడు స్టాలిన్. ఇక కమ్యూనిష్టుపార్టీ... "సోవియట్ రష్యాయే ప్రపంచ విప్లవకోట. మిగతా వెట్లుపోయినా ఆదొక్కటి భద్రంగావుంటే చాలు" అనే వైఖరిలోకి దిగజారిపోయింది. ఇది నిజమైన విప్లవకాంక్షులకు రుచించునా? ప్రపంచ కర్షక కార్మికులందరి స్వాతంత్ర్యంసాధించే ప్రపంచసంఘటనే మన ఆశయం. అట్లు గాకపోయినచో, అది సోవియట్ రష్యాయే కానిండి విప్లవప్రతిరోధక ముఠాలో చేర్చదగిందే అని మా విశ్వాసం.

ఇక్కడి పరిస్థితులుఅన్నీ వున్నదివున్నట్లు చిత్రించటం సాధ్యంగాదు. మనోగత భావాలన్నింటిని ప్రకటించుకోనుట కష్టం.

సామాన్యకార్మికునిభావాలు

యుద్ధం ప్రారంభమైన మొదటిరోజులలో లేబర్ పార్టీ, కమ్యూనిస్టుపార్టీ యితరబృందాలు కూడా, యుద్ధవ్యతిరేకప్రచారం చేశాయికార్మికులలో. నిజంగా బ్రిటన్ స్వాతంత్ర్యంకోరకే పోరాడుతున్నదని బహుకొద్దిమంది మాత్రమే మనస్ఫూర్తిగా నమ్మినారు అప్పుడు. కానీ వారంతరూ తాసుమారయ్యారు రష్యాయుద్ధప్రవేశంతో. పాపం......

ఐతే కార్మికులందరకూ తెలుసు తమ ప్రభుత్వం ఆ సోవియట్ ప్రభుత్వంలాగా పోరుసలుపలేదని. వారంతా సోవియట్ వీరుల ప్రతిఘటనను పొగడుకుంటారు. మరోవంక వీలున్నంతవరకు, కుదినిముషందాక యుద్ధరంగానికి దూరంగా వుంటూ, అపారప్రతిఘటన ఫలితంగా రష్యా బలహీనపడుటను కాంక్షిస్తూ సామ్రాజ్యటక్కుల కేటియగు తమ ప్రభుత్వవంచనాను నిరసించుతారు. అంతరాత్మలో బ్రిటిష్‌ప్రభుత్వం అర్ధఫాసిస్టు స్వరూపమూ అని సందేహిస్తారు సామాన్య కార్మికుడు.

1939 (యుద్ధం) కు పూర్వం బ్రిటిష్‌కార్మికుడు ఏమి సౌఖ్యం పొందినాడని? ఏ సౌఖ్యాన్ని కాపాడుకోటానికి బ్రిటిష్‌కార్మికుడు వుత్సాహంతో నిష్కల్మషహృదయంతో పాటుపడగలడు?

వింత కౌగలింపులు

కార్మికుల యీ మనోగత భావాలను గమనించలేక, ధనికవాదులతో ఆదనపుసౌకర్యాలు, పెన్షను మొదలగువిచ్చాలకు ప్రాకులాడుచేరాల కార్యక్రమాన్ని అవలంభించుతూ, లేబర్ పార్టీ సామ్రాజ్యవాదుల చెలిమి ఫలితంగా, తనూ ఒక సామ్రాజ్యశక్తి అయిపోయింది. ఇక కమ్యూనిష్టుపార్టీ సోవియట్ విదేశాంగ అనధికార శాఖలాగా వ్యవహరించుచుంటూ, "సోవియట్ యూనియన్ క్షేమం" అను మిషతో వీరూ ధనికవాదులతో చేరులుగల్పి స్లైటుమార్చారు.

ఫలితం...కథ మొదటికి పెట్టాలని వచ్చింది మళ్ళీ.

అయినా నిరాశ చెందుతామా? ఇట్టి పరిస్థితులలో కూడా, ధైర్యం కోల్పోకుండా, ఉత్సాహంతో పనిచేస్తున్నాము.

పతిత ప్రజలపట్ల సానుభూతి

ఆగస్టు 3వ వారంలో కాక్స్టన్‌హాల్‌లో ఒకసభ ఏర్పాటుచేయబడింది. ఆ సభలో నేను ఆఫ్రికావాసికులసంఘ ఆర్గనైజరు 'క్రీన్ జోన్సు' మొదలైనవారం మాట్లాడాం. వి. ఆర్. ఎ. ఆఫీసరు ఆ సభకు అధ్యక్షతవహించాడు. సభలో "భారతదేశ పరిస్థితులు" అనువిషయముపై మాట్లాడుతూ, పతిత (వలస) ప్రజాస్వాతంత్ర సంఘటనోద్యమావశ్యకతను చాటినాను. క్రీన్ కూడా ఆధోరణినే బలపరచాడు. 'రెగ్' కూడా, ఆవారంలోనే మరొకసభలో మాట్లాడుతూ ఆదే ధోరణిని అవలంభించాడు. పాపం కృష్ణమీనన్ మాత్రం కమ్యూనిష్టుల చెలికాడై వింతగొల్పు తున్నాడు....

—

Why Not You Use & Enjoy
HIGH CLASS TEAS
(PEKOE & ORANGE PEKOE)
SHELL BRAND
REPUTED NILGIRIS PRODUCTION
TRADE ENQUIRIES SOLICITED
KAVALI BROS, GUDUR
(Nellore Dt.)

Piles Specialist:
మూలవ్యాధులు, భగందరాలు, లా టీలు, ఎంతకాలాన్నుం ఉన్నా, ఏ పరిస్థితులలోనున్నా, అపరేషను లేకనే త్వరలో నమ్మిక చేయబడును.
డాక్టరు: ధనంజయనాయుడు, శిఖరంవారివీధి, నెల్లూ

ధాతుపుష్టియు, శక్తి వర్ధక
మదనమం
ధాతుక్షీణత, మలబద్ధకము, స్వ ... టికి అత్యుత్కృష్టమైన గుణమును ఇచ్చును. ఇది రక్తమును,వీర్యమును, అధికపరచి దేహమునకు క్రొత్త ఉత్సాహంక లిగించును. వెల డబ్బీ రు 1
రమణవిలాసిని వటిక
దారుణశక్తిని వృద్ధిచేసి, బలహీనులను, వృద్ధులను వివాహితజీవితములోని సౌఖ్యమును రం జిల్ల చేయుచున్నవి. డబ్బీ రు. 1.
మదనమంజరిఫార్మసీ, చైనాబజారు,మదరాసు
నెల్లూరు: ఆర్యన్ ఫార్మసీ, ట్రంకురోడ్డు.
కావలి : ఓరియంటల్ స్టోర్సు.
పాలకోల్: బాంబే ట్రేడింగ్ కంపెనీ.

స్థాపితము 1920
కుష్ఠు.సుఖ.బొల్లి. మొదలగు దీర్ఘవ్యాధులకు ప్రథమ చికిత్సాలయము
సిద్ధౌషధ
రెడ్డి అండ్ కో
గోపాలపురము.తూర్పుగోదావరిజిల్లా
బ్రాంచి: యస్. కిష్ణు. గాంధీనగరము బెజవాడ

యస్. కె. వేలు & సన్సు
(గడియారాలు - కంటిఅద్దాలు
ఎలక్ట్రిక్ క్లాక్సు, గోడగడియారాలు, చేతిగడియారాలు, టేబిల్ మీద ఉంచుకొనే మున్నగు అన్నిరకముల గడియారాలు, కంటి అద్దము ఫ్రేములు అన్ని మావద్ద దొరకును.
యస్. కె. వేలు అండ్ సన్సు,
ట్రంకురోడ్డు - నెల్లూరు

శ్రీ సాయిబాబా మెటల్ బాడ్జీ
వెల 1-కి 0-7-0 ఒకడజను వెల 4-12-
(తపాలా చార్జీలతోసహా)
ఈ క్రింది అడ్రెసుకు 7 అణాల తపాలాబిళ్లలు పంపినవారికల మీకు ఒక లాకెటు పంపబడును
శ్రీ బాబా పబ్లికేషన్సు,
33, కృష్ణప్పనాయకన్ టాంక్ వీధి,
జి. టి. మదరాసు.

జాతీయవిద్యార్థి సంఘాలు

క్రమ్యూనిష్టులు, జాతీయవిద్రోహ వైఖరిని అనుసరించి, ప్రజాయుద్ధమను వింతవాదనను లేవదీయటమే మొదలు ఆంధ్రదేశంలో విద్యార్థులు తిమ్మినిబమ్మిని చేయచూచారు. ఒకరి పునరాలోచింపుకోటానికి.

గ్రుడ్డితనంగా కమ్యూనిష్టులను అనుసరించి, తమూ ప్రజాయుద్ధమని చంక లెగురవేయటం అని శంకించారు.

"వలసదేశాలు....దానిసదేశాల సామ్రాజ్య వాదులతో చెలిమిజేసిరా.... దాస్యశృంఖలాలు మరింత గట్టిపడక మానవు" అను లెనిన్ మహాశయుని సూక్తిని మననం చేసుకున్నారు.

ప్రజాయుద్ధ నినాదాలుచేస్తూ, ప్రజల మోసమిచ్చి జాతీయప్రజ కమ్యూనిష్టులను ధిక్కరించ ఉద్యుక్తులయ్యారు.

ఇంతలో దేశమాతపిలుపు ...

బొంబాయిలో మన జాతీయనాయకులందరిని ఒక్కమారుగా అరెస్టుచేయటంతో, ప్రజల స్వాతంత్ర్యతృష్ణప్రస్ఫుటమైంది. స్వాతంత్ర్యవాహిని వెల్లువై పారింది. ఆసేతుహిమాచల పర్యంతం ఎక్కడచూచినా, ఆవేశము, అసంతృప్తి, సామ్రాజ్య వాదులపట్ల విముఖత (లీన్ యూటంగ్, లూయీ ఫిషర్ ప్రభృతులు అంటున్నట్లు, బ్రిటిష్ పత్రిక న్యూస్ క్రానికల్ ఒప్పుకున్నట్లుగా), ఇది వరకెన్నడూ, కనివిని ఎరుగనంతటి వ్యక్తరూపం దాల్చింది.

ఇది ఆగష్టు రెండవవారంలో సంగతి.

వలసదేశాలుముమ్మందు "జాతీయ స్వాతంత్ర్యం సంపాదించాలి. సామ్రాజ్యవాద దాస్యశృంఖలాలనుండి బయటపడితేనే గాని ఫాసిస్టు వ్యతిరేకయుద్ధంలో సంతోషంగా పాల్గొన లేరుఆప్రజలు"

వచ్చేవారం
"మిత్రమండలి విజయాలు
పి. సి. జోషీ పల్టీలు"
కాపీ స్ రిజర్వు చేసుకోండి.

మలయా, బర్మా, సింగపూర్‌ల అనుభవం ఈ యదార్థాన్ని మరింతగట్టిపరచింది. అయినా బ్రిటిష్ సామ్రాజ్యవాదులు...మనలో జాతీయైక్యత లేదని; అందరూ యేకమైతే, స్వాతంత్ర్యం అనే బీరువా తాళంచెవులు చేతికిస్తామని అంటూ సాకుచెప్తూవచ్చారు.

ఆనాటి క్రిప్సుపల్కులు

మనలో పరిపాలనా దక్షతవున్నదా లేదా? ఐక్యతఉన్నదా లేదా? లీగ్‌తో రాజీ లేకపోవటం, స్వాతంత్ర్యసంపాదనకు అటంకమా? అను ప్రశ్నలకు సర్ స్టాఫర్డు క్రిప్సుగారి పలుకులనే జవాబుగా చెప్పుకుందాం.

"సర్ స్టాఫర్డ్ క్రిప్స్ వెనుక ఇండియాకువచ్చి వెళ్లినపిమ్మట ఇలా వ్రాశాడు. "ముస్లింలీగ్ స్వాతంత్ర్య ప్రతిరోధకసంస్థ. దానికిముస్లింలలోగూడా పలుకుబడిలేదు. ముస్లిం ప్రజాసామాన్య మందరూ స్వాతంత్ర్యాభిలాషులే..."

మరొక్క విషయం. స్వాతంత్ర్యం పొందుటకు ముందు ఐక్యత సాధ్యపడదని చరిత్రే రుజువు చేస్తోంది. ఒకానొక అమెరికన్ రచయిత 'భారతదేశానికిస్వాతంత్ర్యం యిస్తే అంతర్యుద్ధాలు చెలరేగుతాయి ఐక్యతలేనందున' అను సామ్రాజ్యవాదుల సాకుకు జవాబుచెప్తు యిలాఅన్నాడు.

"మనమందరం స్వాతంత్ర్యపోరాటాలు సాగించినవారమే. మన స్వాతంత్ర్యపోరాటాల కాలంలో మనలో ఐక్యతవున్నదా? ఐక్యత లేనంతమాత్రాన మనం స్వాతంత్ర్యాన్ని సాధించకుండా బానిసలుగ వున్నామా? స్వాతంత్ర్యం పొందిన పిమ్మట అంతర్యుద్ధాలంటారా? మన మెవరము అంతర్యుద్ధాలు అనుభవించలేదా? మన అంతర్యుద్ధాలను పరిష్కరించుకొనుటలో విదేశీయులసహాయాన్ని మన మెవరమైనా అర్థించామా? అట్లే ఇండియా విషయంలోగూడా. ఇండియాలో అంతర్యుద్ధాలు వస్తే అది ఇండియా చూచుకోవాల్సిన విషయమే. మనకేమీ జోక్యం వుండరాదు. కాన ఐక్యత లేదు అనేది స్వాతంత్ర్యము యివ్వకపోవటానికి సాకుగా నేరదు.

అంత రెందుకు? అమెరికాలో నీగ్రోలకూ స్వాతంత్ర్యం అందరితోపాటు యిస్తే, నీగ్రోలు కన్నీరు కార్చారట. అయితే వారికి స్వాతంత్ర్యం యివ్వలేదా?

దీనికి కారణమేమి? బానిసవృత్తిలో తరతరాలుగా మ్రగ్గిన ప్రజలకు స్వాతంత్ర్యమంటే ఏమిటో తెలియనీయలేదు. వారికంటికి కనిపించేదల్లా లాలించి బుజ్జగించే తమ యజమానులే.

సామ్రాజ్య తంత్రాలు

అట్లే భారతదేశానికి స్వాతంత్ర్యం ప్రసాదిస్తే కన్నీరుకార్చు మహనీయులూ లేకపోలేదు ఉదాహరణకు ముస్లింలీగ్ అట్లుచేయవచ్చు. సామ్రాజ్య పాదధూళిని శిరములనిడుకొని, పావనులయ్యామని భ్రమించే జోహుకుంవాలాలకూ, స్వాతంత్ర్యం కంటకంగా వుండవచ్చు.

దీనికి అసలు కారణమేమి? మనలోమనకు ఐక్యత, రాజకీయ చైతన్యం కుదరకుండా, కొందరిని చేరదీసి, బుజ్జగించి పరమ భక్తులుగా తయారుచేసుకొని, వారిని ఆయుధములుగా యోగించుకుంటూ, స్వాతంత్ర్యమార్గముకు అడ్డుపెట్టుతూ, చిరస్థాయిగా మనపై పెత్తనం ఫలాయించాలనే ఆశగల సామ్రాజ్యవాద పన్నుగడయే కారణం. సంపూర్ణ ఐక్యత లేనంతమాత్రానే స్వాతంత్ర్య వాంఛ స్తంభించి పోవాలసిందేనా?...అని విద్యార్థులు తమ్ముతామే ప్రశ్నించుకున్నారు.

గ్రహించారు సామ్రాజ్య వాద టక్కులను అవగాహనచేసుకున్నారు ప్రజాయుద్ధ నినాదాల బండారాన్ని. అర్థంచేసుకున్నారు జాతీయోద్యమ తత్వాన్ని. ప్రదర్శించారు తమ జాతీయభక్తిని. సయ్‌అన్నారు స్వాతంత్ర్యసంపాదనకు, ఢంకా బజాయించి ప్రజాయుద్ధవాదులకు ప్రబల శత్రువులయ్యారు. "జాతీయతముందు అంతర్జాతీయత వెనుక" అని చాటారు.

జాతీయత ఒక వెర్రిగాదని జాతీయతాప్రభావాన్ని చులకనచేయరాదని మార్క్స్ మహాశయుని మంత్రాన్ని మననం చేసుకున్నారు.

అయితే వీరికి అంతర్జాతీయత గిట్టదా? గిట్టకేమి? జాతీయతను అంతర్జాతీయతతో మేళవించు జాతీయోద్యమ సారధి జవహరలాల్ నెహ్రూ అంతర్జాతీయవాదికాడా? అంతర్జాతీయ కర్షక కార్మిక రాజ్యసమాఖ్య యేర్పడితేనే, యుద్ధాలు సమసిపోవునని చాటు అచార్యరంగా అంతర్జాతీయతను విస్మరించాడా? అని అన్నారు.

ఈ వాదం గిట్టని కమ్యూనిష్టులను స్వస్తిచెప్పి జాతీయవిద్యార్థిసంఘాలను నెలకొల్పుకున్నారు.

—కేసార్ మజ్ దూర్ వాలా.

—

యుద్ధపు తునకలు.

మ్యాగసీ, సాళువాటీప్రాంతాలలో ... జపాన్ చేతులలో వున్న ప్రాంతాలను సమీపించుతోంది. సాళువాటీని పట్టుకోగలిగితే అయిమా ప్రాంతంపట్టితే, జపాన్ ఆక్రమిత దీవులన్నింటిని ... మా! ఏమైనా ... లదు ...

... 10 లక్షలటన్నుల ... లను పోగొట్టుకున్నదనేవార్త సత్యదూరమన్నారు ... అమెరికన్ ... కార్యదర్శి కర్నల్ ... గ్యాడల్ కెనాల్‌లో అమెరికా సేనలుపురోగమనం చేస్తున్నాయి. జపాన్ ... స్వాధీనం చేస్తూ, ఆక్రమించిన జపాన్ సైనికుల ... తిప్పికొట్టారట.

నెల్లూరుకు వస్తున్నది!



శ్రీనివాస కులకర్ణిగారి బృందము.
ఇదే తొలిసారి - అపూర్వ తరుణమును
పోగొట్టుకొనకుడు.
తేదీ?

ఆరోగ్యమే మహాభాగ్యము

దీని నాశించు ప్రతి గృహమూ సేకరించవలసినవెవ్వి?

● పర్గో - లాక్సు: మలబద్ధము, అజీర్తి, పైత్య వికారము, కడుపులోని దుర్వాయువుల నశ్యర్యతముగ నివారించును.

● పెయిన్ - ఆఫ్: జ్వరము, జలుబు, సకల విధములైన నొప్పులు, నుదుట నొప్పితో సహా గాలికి ... పారద్రోలును.

● కాఫైన్ అండ్ ఆస్ప్రిన్: ... తలనొప్పిని తక్షణమే, తీసివేసినట్లు పోగొట్టును.

ఇవన్నీ ఆరోగ్యపద్ధతులలో అమెరికాదేశములో తయారైనవి.
మూడు రకములున్నూ చిన్నప్యాకెట్లలో అన్నిచోట్ల దొరకును.
ప్రతిది ప్యాకెట్టు ఒకణా. ఏజెంట్లు కావాలి.

కావలి బ్రదర్సు, గూడూరు జంక్షన్.

వచ్చేవారం 4 పేజీలు.

వచ్చేవారంలో ఆఫీసుకు 3 రోజులు సెలవుగాన, 15 తేది సంచిక 4 పేజీలు మాత్రమే ప్రకటించబడును.

— మేనేజరు.

జమీన్ రైతు

8-1-1943

ఆహారసమస్య - ప్రభుత్వనిస్సహాయత

హిందూదేశంలో తనకు చాలినంత పంటను పండించుటకు ప్రభుత్వం కొంత శ్రద్ధను చూపినా, కంట్రోలు ఆచరణయందు ప్రభుత్వం అవలంభించిన విధానము పూర్తిగావమ్మైపోయింది. దీనినే ప్రభుత్వసభ్యుడు నళినీరంజన సర్కార్ గారు అంగీకరించి, గండమును దాటించను ప్రభుత్వమునకు శక్తి చాలనట్లు ప్రకటించుట శోచనీయము. వీరికి సలహాచెప్పను విజ్ఞులను ఇంగ్లండు నుండి పైన దిగుమతిచేసో, లేక ఉన్న మనపెద్దలు విశ్వేశ్వరయ్యబోంట్ల సలహాలను పొందియో 40 కోట్ల భారతీయులకు ముప్పూటతిండి లభింపజేసే మార్గాన్ని వెతకవలసివున్నది.

కాలంబాగుండి - పంట బాగాపండివుంటేనే మనకు గోధుమ - బియ్యం విదేశాల నుండి రావాల. వచ్చేదానికి వడ్లుపండించేదేశాలన్నీ జపాన్ హస్తగతమైనవి - మిగిలిన బ్రెజిల్ దూరమైంది - అక్కడనుండి రప్పిస్తామంటే నావికాబలం చాలదు - చాలినా శత్రుపీడను (సబ్. బోట్లు) తప్పించుకొనుట దుస్సాధ్యంగా వున్నది. యిక గోధుమకు ఆస్ట్రేలియా ఒక్కటేశరణ్యం. ఇదే మనకు సుమారు 5000 మైళ్లలో వుండుటచే నావికా ఆశ్రావంచేత మనకంత సహాయకారిగాలేదు అని సర్కార్ గారు పలికి సమస్యాక్లిష్టతను దారుణ తరము చేస్తున్నారు.

దీనికితోడు మనదేశంలో గోధుమపంట చెడి ఆశ... ఫలితాన్ని సమకూర్చలేదు - బొంబాయిలో పంట చెడింది - మనరాష్ట్రంలో పూర్తిపంట లేదు - ముఖ్యంగా నెల్లూరు జిల్లాలో మొలగొలుకులు అర్ధఫలితం. ఎక్కువ పంటకుగా చల్లిన కొన్ని వగైరాలుగూడ తెగుళ్లకులోనైనవి. యెటుచూచినా దుర్భర క్షామమే హైందవప్రజను నోరు తెరుచుకొని క్రూరపుచూపుల చూస్తున్నది.

ఈ సమయంలో ప్రభుత్వం పూర్ణప్రజ్ఞను వినియోగించి, దేశంలో క్షామపీడిత ప్రదేశాలకు విరివిగా ఆహార పదార్థములపంపి సమృద్ధిగా వున్నచోట్ల లేమనింపుపెట్టి ఆకటిబాధను నివారించి దేశంలో ఆశాంతి ప్రబలకుండా చేయవలసివున్నది. పాలకస్థానంలో విశేషంగా వున్న వర్తకులనుండి ధాన్యమును ప్రభుత్వము స్వాధీనపరచుకొని, సరిపంచిపెట్టితేనేగాని సమానవ్యాపకాన్ని పొందదు. దీనికితోడు ఎగుమతి పొత్తిగా మానిపేయవలెను.

ఇది రైతుకు అన్నివిధాలా కడగండ్లదినాలు - అందులేని అధికధరలలో పంట లేకపోయినందున యెన్నో రైతుకుటుంబాలు కూలిపోగలవు - ఇతరులకు అవసర ఆహారపదార్థాల సమకూర్చినట్లే రైతుకుగూడ రైతికావసరాల న్యాయమైన విలువకు అందునట్లుచేసి, రైతులోకాన్ని నిలిపి దేశాన్ని సుభిక్షంచేసుకోవలసిన బాధ్యత ప్రభుత్వముదే!

—

పత్రికలు - ప్రభుత్వప్రతీకారము

అనుకొన్న ఒడంబడికకు భిన్నంగా కొన్ని రాష్ట్రప్రభుత్వాలు నడచినందుకు అసమ్మతి సూచకంగా ప్రభుత్వప్రకటనలు - బిరుదాలు ప్రకటించరాదని పత్రికాసంఘంవారు నిర్ణయించుకొని నూతనవత్సర బిరుదములు ప్రకటింపరైరి. బిరుదములచేతనే చాలామందిని తమదానులను చేసుకొను ప్రభుత్వమునకు - బిరుద వ్యామోహితులకు ఇది పెద్ద సుత్తెపెట్టు. దీనికిగా ఇతర రాష్ట్రములకు ముందే మదరాసు ప్రభుత్వం "మావార్తల మీకివ్వము" అని బెదరించుట హాస్యాస్పదంగా వున్నది. మేము ప్రకటించము అన్నదానినే ఇవ్వమనుటలో స్వారస్యమేమో తెలియకున్నది. జిల్లా అధికారులలో కలెక్టరు చెటూరు దీనిని తన మండలం గూడ ప్రవేశపెట్టి కొంత రామమూర్తి గారికి తగిన శిష్యుడనిపించినాడు. యితర అవసర విషయాలలో యింత త్వర చూపకపోయినా, యీ విషయంలోనైనా యితర రాష్ట్రాలకు మార్గదర్శక మైనందుకు మనరాష్ట్ర పాలకులు ప్రశంశాపాత్రులు.

ప్రభుత్వము పత్రికలతో కలహించుట ఈయుద్ధ సమయంలో అంతశ్రేయస్కరం కానేరదు. పత్రికలుచేసే యుద్ధప్రచారంలో పాతికపాలైనా కోట్లుసవాన్ని మ్రింగేవారి యుద్ధ ప్రచారసంస్థ చేయలేకున్నది. ప్రభుత్వశాఖాప్రకటనల కంటే ప్రజాపత్రికల వ్రాతలు ప్రజలలో ఎక్కువ విశ్వాసమును కలిగించుననుట నిర్వివాదాంశము.

పత్రికాసంఘ నిర్ణయానికి భిన్నంగా మద్రాసు మెయిల్ పత్రిక నడచుకొనుట విచారకరము.

—

జపాన్

బర్మాలో ఆక్యాబ్ రేవుకు జపాను నౌకల రాకపోకలు జోరుగా సాగుతోందిట. సైనికులను, సరఫరాలను చేరుస్తున్నారో... లేక అక్యాబు ఖాళీచేస్తారోమరి! రోజులలో వారాలలో జపాన్ నిర్ణయం బయటపడిపోతుంది అంటాగా.

దేశిరెడ్డి శేషరెడ్డిగారి అస్తమయము.

—•—

కాంగ్రేసుసేవలో, జమీన్ రైతుసేవలో, ఒకనాడు అఖండవిశ్లిష్ట భక్త్యావేశాలతో దీప్తవంతంగా మెరిసిన మిత్రులు దేశిరెడ్డి శేషరెడ్డిగారు కొంత కాలముగా క్షయ, వ్యాధి మేహములతో బాధపడుచు 7-1-43 తేది పగలు 3 గంటలకు గూడూరులో పరమపదించిరని తెలుపుటకు చింతిలుచున్నాము. వారి కుటుంబానికి మా సానుభూతి.

రెడ్డిగారి ఆత్మకు శాంతికలుగుగాక.

* * *

గూడూరు రాజేంద్రిరావుగారికిల్లిస్సి చలపతి నాయుడుగారి సోదరిస్సి, ఆరవెలమ ఆంధ్రా భాషాప్రేమికుల కృషికి దోహదమిచ్చిన శేషమ్మగారు 4 తేది మరణించిరని వినుటకు చింతిలుచున్నాము. వారికుటుంబానికి మా సానుభూతినందిస్తున్నాము.

నెల్లూరుజిల్లా వరిపంట

—※—

మొదట అనావృష్టి - ఆతర్వాత అకాల అతివృష్టివల్లను యిప్పుడు మేడంయిరుపు మొదలకు తెవుళ్లవల్ల నెల్లూరు డెల్టాభూముల వరిపంట హీనఫలితాన్ని ఇస్తున్నది. నార్ డెల్టా అసలే పోయినవి. సరాసరి మంచిభూములు ఎకరానికి పందుంఆద్యేటట్లులేదు. జిల్లాలో సుమారు ముప్పాతిక పంట నష్టం. యిది రైతుకు గొప్పనష్టం. రైతులకు శిస్తుకే భారంకాగలవు. వెంటనే ప్రభుత్వం విచారించి, శిస్తురివిజను పంటకు తగినట్లుగా యిప్పించుట అవసరము.

వ్యాఖ్యలు

రాగి ఎక్కడకుపోయింది?

ఈయుద్ధదినాలలో, అన్నిటికిఅలముకొన్న కరవు లోహాలకు, ముఖ్యంగా రాగికిగూడ తగిలి చిల్లరలేక దినచర్యలలో చాల యిబ్బందిని కలిగించుచున్నది. చిల్లరలేనందుకు కారణం కొందరు చిల్లరను దాచిపెట్టుటఅయినా ఆసిలో రాగి లేకపోవుటకు యితరకారణాలు వుండాలగదా! రాగి యుద్ధంలో ఎట్లా ఉపయోగపడుతుందేది 'ఏకనామిస్టు' పత్రిక ఇట్లా వ్రాస్తున్నది: రాగి ఉత్పత్తిలో సగం ఎలెక్ట్రికల్ సామానులకు మిగత సగం అమ్యూనిషన్ (బాంబులు మొదలగు పేల్పుడువస్తువులు) కు వినియోగింపబడుతున్నది.

ఒక బాంబర విమానానికి రెండుమైళ్ల నిడివిగల రాగి తీగ కావాలి. ఒక విమానానికి 500 పౌనులుకావాలి. 20,00,000 పౌనులు ఒకయుద్ధ నావకు కావాల. దినానికి వేలకొలది టన్నుల మందు ప్రేల్చబడి వేలకొంది విమానాలు ఉత్పత్తి చేయబడుచుంటే ఎంతరాగి కావాలనో వూహించండి.

1940 లో అక్షరాజ్యాలు 107 టన్నుల రాగినిమాత్రమే భూమినుండి త్రవ్వగలిగింది. ఇక మిత్రరాజ్యాలు 1595 టన్నులు సంపాదించినవి. ఇప్పుడు అమెరికాలో 80,000 టన్నులు స్టాకు చేయబడివున్నవి. కాని, జపానుమాత్రం కొన్ని ఏండ్లకు చాలినంత రాగిని నిలువచేసికొని యున్నదని భావింపబడుతున్నది.

ఇట్లా సమస్తలోహాలు లాగిపైపోతూ అదే సమయంలో - విలువ అవసరాలలో బంగారుతో తులతూగుతున్నవి.

పాకిస్థాన్ పుట్టుకకు కారణాలు:

5-వ పొలిటికల్ సైన్సు కాన్ఫరెన్సు అధ్యక్షులు గురుముక్ నిహాల్ సింగుగారు ఆగ్రాలో ఇట్లా పలికినారు:—

దేశంలో రాజకీయబాహ్య ఐక్యతకుగా భిన్న భేదాలు మొదట ఆదరింపబడ్డవి. దానికిగాను ఎన్నికలలో ప్రత్యేక ప్రాతినిధ్యాలు ఒసంగబడినవి. ఈ నిర్భాగాలను బ్రిటిషు రాజనీతి స్వార్థానికి బాగా ఉపయోగించుకొన్నది. 1919 లో సంస్కరణ విచారణసంఘంవారు నిరసించినా అన్నిజాతులకు అన్నిచోట్లా ప్రత్యేక ప్రాతినిధ్యాన్ని యిచ్చింది. దోక్యరము కుదుకలు చేసి విధానం 1933 కమ్యూనల్ అవార్డుతో పరిపూర్ణత్వాన్ని పొందింది.

— పల్లెలు —

అల్లూరు.

పేట సహకారసంఘ రజతోత్సవం చక్కగా విజయవంతంగా జరిగింది. —పౌరుడు.

ఊరముక్కల పోస్టు.

ఆ గ్రామపెద్దవ్యక్తి ఎవరో తెలియదు గాని మదమనూరు జనసంఖ్య 4 వేలలో ఒక్కరూ గూడా పోస్టుఆఫీసునుకూర్చి ఆక్షేపించేవారు లేరు అని పోస్టుమాస్టరంటాడు. మదనూరువ్యక్తి పేరు, ఎప్పుడెప్పుడు అక్రమంజరిగె వివరము బైట పెట్టడం మంచిది (జ. సం.)

పాలచూర్సారు.

గత 31 తేది ఆరోగ్యవారోత్సవము జయప్రదంగా జరిగింది. రామసుబ్బారెడ్డి, రాఘవయ్య ప్రభృతు లుపన్యసించారు. విద్యార్థులు నాటక పాత్రలు ధరించి చక్కగ నటించిరి. -సి. వి.

పాదలకూరు.

ఆకలిబాధచే వచ్చే పేదలకు నామువేకుండా కొన్నిపుట్లుధాన్యం యిప్పించారు రేగా రామిరెడ్డిగారు. ఇట్లే అన్నిచోట్లచేస్తే పేదలకు యీ కరువులో కొంతబాధ తగ్గును. —కృష్ణయ్య

ఇందుకూరుపేట.

గత 31 తేది భారతీగ్రంథాలయ, ప్రథమ వార్షికోత్సవం చక్కగా జరిగింది. అధ్యక్షులు ధరణికోటవారు, సంగుబోట్ల శర్మగారు, సాహిత్యవృద్ధులు ఏ గాదిరెడ్డిగారు, కరణ కవి, ఆదినారాయణయ్యగారలు సమయకేశముల వినిపించిరి.

—స్వీకర్త.

జిన్నాలో మార్పుకు కారణాలు:

1938 ఎన్నికలలో కాంగ్రెసుకు కలిగిన అఖండ విజయం యితరపక్షాలకు - ముఖ్యం ముస్లింనాయకులకు దిగ్భ్రమకొలిపింది. ఆతర్వాత కాంగ్రెసువారు ముస్లింసామాన్య జన ప్రబోధ కార్యక్రమం ప్రవేశపెట్టగానే జిన్నా ముస్లింజాతి తనకు దక్కదనుకొన్నాడు. దీనిని నిరోధించి తన అధికారాన్ని నిలుపుకోవాలనే తీవ్ర మానసిక ఆందోళనే పాకిస్థాన్ సిద్ధాంతాన్ని పుట్టింపజేసింది. అందుకనే మొదట ముస్లిం మాస్ కాంటాక్టు ప్రచారాన్ని అరికట్టి - తన పైపు దృష్టి మరల్పగలిగిన ఒక ఆవేశపూరిత ప్రబోధాన్ని చేయదలచుకొని 'రెండుజాతుల సిద్ధాంతము - మాతృదేశాల సంపాదన' అని 1940 లో పాకిస్థాన్ ఆందోళన ప్రారంభించాడు.

ఇదిగాక: ముస్లిం మెజారిటీగల రాష్ట్రాలలో దేనిలోగూడ లీగుమంత్రివర్గం ఏర్పడకపోవుట,

కాంగ్రెసు అధికారం స్వీకరించదలచుకొని నడమంత్రపు మంత్రులను - వీరిలో ఎక్కువమంది లీగుసభ్యులు - అధికారంనుండి తొలగించుట,

లీగు - కాంగ్రెసు మంత్రివర్గాల ప్రయత్నం భగ్నమై - మిగత 4 రాష్ట్రాలలో కొయిలీషన్ మంత్రివర్గాలు నెలకొల్పబడుట,

ఇదే సమయంలో - యూరప్ ఖండంలో జకోస్లావాకియా యందలి సుడెటన్ జర్మనులు, భిన్నజాతి ఆందోళనలో కృతకృత్యులై, జర్మనీలో కలసిపోయినవార్త జిన్నాకు ఒక దివ్యజ్యోతివలె ప్రకాశించి, భావి కార్యక్రమాన్ని చూపించి.

ఈ వస్తుసామగ్రిని, అమృవుగా తనమేధాసంపత్తితో వినియోగించి, ముస్లింజాతికి అప్రతిహత ఉత్సాహాన్ని - దీక్షను కలిగించాడు. జిన్నా ఇక త్వరలోనే యితర ముస్లిం దేశాలలో లీనమైపోను ఉవ్విళ్లూరుతున్నారు - లీగు ఆదేశం ఎక్కడ సమమ్మదీయులు.



జక్కా వట్టమ్మపాహైస్కూలుకే, శేశాల వట్టయ్యను అభినందిస్తూ మద్రాసుమిత్రులు అభినందనాలంపారట. దీనికి తాయమారు ఫిలిం దిత్తు తండ్రి రామానుజంశెట్టిగారేమంటారో?

సరే! జక్కా వట్టమ్మకు బిందు పరిధాన పైకంధరివాలు, జన్నవాడ కామాక్షితాయిభూములు తనకు రావాలనిచేసిన దావాలో ఓడిపోయిన ముద్దివాలు, కవలసంతానంమాదిరి ఒకే ముహూర్తాన ఒవగూడినందున వారిని అభినందించాలో, ఓదార్చాలో?

టవునులో ఆయుర్వేద అనువతిని ముత్తరాజా శ్రీనివాసరావుకు కత్తిపోటులభించిన ప్రదేశాన్నుండి, ట్రింకురోడ్డును కో ఛా వం త ం శేసిన "చెరుకువేదుల భవనపాంతానికి మారిస్తే ప్రజలకు సౌఖ్యంగావుంటుందని శ్యామయ్యంగార్ స్వర్గసీమలోని "కర్నాటక వైద్యశాల" ండి కబురంపుతున్నారు. కమీషనరుగారి మెగమాటం ఏమంటుందో?

దేవసంస్కృతకళాశాలలో తిరుపతి తర్క శిరోమణి, వుదారి సుబ్బరామయ్యగారిని (ఏర్పేడుఆశ్రమంలో రు. 24 లు. జీతంలోవున్నవారని) రు. 20 ల జీతంతో ఏర్పరచారట. తర్కపాఠాలకు తార్కికున్ని నియమించడం బాగానేవుంది

వ్యాకరణపండితులు మహమద్హ్ శాస్త్రిగారు ధ్వన్యాలోకం యిత్యాది సాహిత్యపాఠం చెప్పంగా, సాహిత్య విద్యాప్రవీణ—వ్యాకరణ విద్యాప్రవీణ—డిగ్రీలుపొందిన మేము ముక్తావళి యిత్యాది తర్కపాఠం చెప్పలేమా అని యిక్కడ చదువుతున్న విద్యార్థులంటారు. నిజమేగాని సాహిత్య పాఠంగూడా సాహిత్యప్రవీణులచేత నే చెప్పించమనడం సబబుగాని, దీన్ని ఆక్షేపించడం మాత్రం సబబుగాదంటాను.

నాటకాలపిచ్చి మరీజాస్తి అయింది. వీటిమూలకంగా నీతికలుగడంలేదుగదా! అవినీతి హెచ్చిపోతున్నది. ధరణికోటలో తాగుబోతు నటుల అవాచ్యచర్యలే - ఇందుకుతార్కాణం.

నిన్నటిరామదాసునాటకం తీరా రాత్రి 10 గం॥ ఆగిపోవడం, విలక్షణం గావున్న రామదాసు సుబ్బరామారెడ్డి పక్షవాతంలోవున్నాడని దుర్వ్యాప్తిచెట్టి మరొకరికి రంగుబూయబోవడం, యీ చర్యలు అల్లూరుకంతా తలవంపు దెచ్చినవి.

జన్నవాడ మునిగాదయ్యా, కాటుమరిగిన ముసలి మొసలిఉన్నది ఆ మడుగులో వాన్ని ఉదరి తరిమిస్తే లాభమనుమరొకాయన వాదిస్తాడు. వీటి నిజానిజాలు దూరానఉన్న మాకంటే సన్నిహితులకే తెలుస్తవి.

జన్నవాడనుండి ప్రకటించకూడని కొన్ని శ్రీముఖలేఖలవక్తాంతాలు వాస్తున్నారు. అట్టివి వ్యక్తిగతాలు. ప్రమాణాల్లమలుకావు. క్షమించండి.

భక్తపోతన.

నెల్లూరు వినాయక హాలులో 7 తేదినుండి ప్రదర్శింపబడుచున్నది. ఆంధ్రులకెల్లరకు తెలిసిన మలభమైన పదకగలకథ, సందిపాటుగోష్ఠి - సౌందు, రాలకు ప్రసంగకేలిగావము, రామబడియుక దృశ్యాలు, చక్కనినటన, అన్నివర్గాలవారికి ఆనందాన్ని గూర్చుతున్నది.

కేసులు

● బస్‌కండక్టరు దండి యతిరాజులు నిషిద్ధ కరపత్రాలుకలిగియున్నాడని పెట్టినకేసు 31 తేదిన తోసివేస్తూ—పోలీసుకేసు దైకి అబద్ధమనీ, ఖాదర్ మొహిద్దీన్ తెచ్చిరోలు సాక్షి గాని, చూచినవాడు కాదనీగూడా రెండు వడ్డించాడు మేజస్ట్రేటు - వకీలు అక్కిరాజా గెలిచాడా? పార్టీ యతిరాజులు గెలిచాడా?

కావలి హైస్కూలుగదికి నిప్పుబెట్టారన్నకేసు తోసివేస్తూ గాలిబ్ సాహెబ్, షరీఫ్ సాహెబ్, వెన్నెలకంటి శ్రీనివాసరావు అనే ముగ్గురువిద్యార్థులను 28 తేది యింటికి పంపారు. ఇందులోగూడా వకీలుఅక్కిరాజు, ముంగమూరు ఓబ్యనాధరావు గార్లు బల్లగుద్ది వాదించారు.

8 దొంగసైకిళ్ళను ఒకేమాటు కోవూరులో ఒక సింగ్ వద్ద నెల్లూరుటవున్ పోలీసులు పట్టుకున్నారు. బాపనయ్య సైకిలు, జిల్లా బోర్డు సైకిలుగూడా యిందులోవున్నవి. ఈ కేసులో భూమా పాపయ్య ప్రభృతులు ముద్దాయిలు. వీరు పాతి పెద్దమనుష్యులే.

వి. గోవిందురాజులు అనే విద్యార్థి నిషిద్ధ వాఙ్మయం కలిగిఉన్నాడని కేసు పెట్టబడి జరుగుతున్నది.

ఇతనికి కాలేజి అటెండెన్సు చాలదని కెయిలు మీద విడదిస్లైనాడు.

నెల్లూరు బజారుధరలు.

మొలగొలుకులు పుట్టి 1-కి		రు 115-0-0
కేసర్లు		95-0-0
ఈశ్వర్లు		30-0-0
రాగులు		165-0-00
జొన్నలు		210-0-0
సజ్జలు		180-0-0
ఉలవలు(విత్తనాలు) తూము1-కి		10-0-0
పెసలు	తూ॥ 1-కి రు	12-0-6
పిల్లిపెసర		7-0-0
మినుములు		14-0-0
మొలగొలుకు బియ్యం	రు 1-కి	4 సేర్లు
అచ్చం తెనాలిబియ్యం	,,	6 ,,
బంగారం	సవర 1-కి	48-4-0
వెండి	తులం 1-కి	1-0-3

నెల్లూరుపత్రికల హర్తాళ్.

పత్రికాధిపతులంతా 5-వ తేదిచేరి తే 6 ది హర్తాళ్ జరుపవలసిగా తీర్మానించిరి. (సివిల్ లిబర్టీస్ వానువార్తిం తీర్మానములో ఏకీభవించలేదు.) ఆ ప్రకారం సివిల్ లిబర్టీస్ తప్ప తక్కిన వారు హర్తాళ్ జరిపిరి.

తే 6 ది సాయంత్రం తిరుగా సమావేశమై పత్రికాసంపాదకుల సంఘాన్ని స్థాపించిరి. అధ్యక్షులు పి. సుబ్బరామయ్యగారు, కార్యదర్శి యం. యస్. మూర్తిగారు. ఈసభలో బొంబాయిలోని స్థాయిసంఘతీర్మానాన్ని బలపరస్తూ, మద్రాసు ప్రభుత్వం పత్రికలపట్ల జరిపినచర్యను నిరసిస్తూ తీర్మానించిరి.

కలరా — నూదిమందు.

కలరా పట్టుప్రదేశాల్లో వుందిగాన పరిశోధన పత్యే కూలీలు నూదిమందు వేయించుకోవలెనని, వారినిమిత్తం 15 తేదినుండి కొన్ని సెంటర్లు యుంచుకు ఏర్పరచామని, జిల్లా హెల్తుఆఫీసరు వ్రాస్తున్నారు.

నెల్లూరు.

శ్రీ రమణ జయంతి 23 నుండి 25 వరకు చక్కగా జరిగినది. పెద్దలకుప్రవ్యాపాలు, శ్రీ రామదెరాగారి అగమనము, పేదలకు అన్నప్రదానము, ఉత్సవము జయప్రదంగాజరిగినవి. (ఓ. వి.)

ప్రజాసేవసంపాదకుని జవాబు.

1 ది జమీన్ రైతులో మేము పక్షపాతముతో నిందావాక్యములు వ్రాసిన బ్రాహ్మణుని మండలించలేదని వ్రాశారు. గత 25 తేది మా సంపాదకీయంలో మేము మండలించేయున్నాము.

— పూలి సుబ్బరామయ్య,
(ప్ర. సే. సం.)

ట్యూనీషియా లో వాతావరణం అనుకూలంగాలేదు. విమానయుద్ధాలు, గస్తీచర్యలు చురుకుగానే సాగుతున్నాయి. మిత్రసేనలవెనుక ప్రక్కకు కొద్దినుండి సైనికులనుదించి, సరిఫరా చిక్కులు కల్పించాలనే జర్మన్ ఎత్తులు పారటంలేదు ఉత్తర ట్యూనిషియాలో. ఒకచోట ఫ్రెంచి స్థావరాలపై దాడులసాగించిన జర్మన్ గస్తీ దళాలను, ఫ్రెంచిసేనలు వెనుకకు తరిమివేశాయి.

—

కేసరివిత్తనాలు.

కేసరివిత్తనాలు, పరిశుద్ధమైనవి మావద్ద దొరకును.

తోటపల్లిగూడూరు, నెల్లూరుతాలూకా. } వంగల్లు కోదండరామిరెడ్డి.

రాపూరుతాలూకా అల్లూరి గ్రామమునసబు కోర్టులో.

సివిలు నూట్ నెం. 3/42 రు.

కడిచేటి పెంచలరెడ్డి సాకిన్ - అల్లూరి.	వాది.
(1) ఇనమడుగు బోడివాడు (2) సంగాపు పాట్టివాడు సాకిన్ - అల్లూరి.	ప్రతివాదులు

పై వాదికి - పై ప్రతివాదులు బాకీవున్నందున దావాచేయగా - నోటీసు ఎన్నిమార్లు పంపినా జారికానందున 14-1-43 తేదికి వాయిదావేసియున్నది. సదరు తేదిన ఉదయం 10 గంటలకు హాజరయి ఆక్షేపణలున్న తెల్పుకోవలెను. లేనియెడల పరోక్షమున తీర్మానించబడును.

అల్లూరి, 7-1-43 } —గ్రామమునసబు.

ప్రకటన.

నెల్లూరు కాకర్లవారివీధికాపురస్థుడు పోకూరు వీరబ్రహ్మయ్యగారు తే 18-12-1942 దిన చనిపోయినారు. వారిఆస్తివిషయములో వారివారసులైన దువ్వూరు వాస్తవ్యులు పోకూరు కామయ్య, ఇందుకూరుపేట వాస్తవ్యులు పోకూరు కోగయ్య, పోకూరు సుబ్బాచార్యులు, పోకూరు సుబ్బమ్మ గారలు కలసి పత్ర వ్రాసుకొని ఆ ప్రకారం వ్యవహరిస్తున్నాము. యిప్పుడు మాలో పోకూరు కామయ్య ఇతర్ల దుర్బోధనలతో అందుకు వ్యతిరేకంగా సదరుఆస్తివిషయమై చర్యజరుపబోతున్నట్లు తెలుస్తున్నది.

కావున సదరు ఆస్తివిషయమై మా పరంబడికకు వ్యతిరేకంగా సదరు పోకూరు కామయ్య చే అన్యాక్రాంతిమ వగైరా చర్యలుచేసినను అట్టి చర్యలు చెల్లవని యిందుమూలముగా తెలుపడమైనది.

ఇందుకూరుపేట 7-1-1943 } పోకూరు కోగయ్య, పోకూరు సుబ్బాచార్యులు.



డోంగ్రేగారి

బాలామృతము

బలహీనమైన బిడ్డలకు పుష్టియున్నూ, బలమున్నూ ఆరోగ్యము నిచ్చును.

నమ్మకమైన

నగలదుకాణం

నమ్మకము, త్వరగా యిచ్చుట, కొత్తరకాలు వీటికి ప్రసిద్ధికెక్కిన ★ అంగడి ఏది?

గుండాల వెంకట సుబ్బారెడ్డి & సన్స్

చిన్నబజారు :: నెల్లూరు.

బ్రాంచి - ట్రంకురోడ్డు, నెల్లూరు.



ఒకసారి "వెల్‌కమ్" బీడి త్రాగిచూచిన దాని సువాసన, శ్రేష్ఠత మీకు తెలియగలదు.

కాకర్ల కామాక్షయ్యగారి

పక్షవాత నివారిణి డిపో.

మా "భువనేశ్వరి గుళికలు" (రిజిష్టర్డు)

పక్షవాతం, రుద్రవాతం, చప్పి, తిమ్మిర్లను త్వరలో గ్యారంటీగ కుదుర్చును. కాకర్ల కామాక్షయ్యగారి ఫోటో ట్రేడ్‌మార్కుగల ఔషధము మాత్రమే వాడుడు. యింతకుమించినది ప్రపంచములో లేదు.

8 రోజులకు ఔషధముల సెట్ రూ. 8-0-0 ప్యాకింగు పోస్టేజి ప్రత్యేకము.

కాకర్ల వెంకటప్పయ్య,
నేటివ్ డాక్టర్, పక్షవాత స్పెషలిస్టు
183 కాకర్లవారివీధి, నెల్లూరు.

కుష్ఠు బొల్లి: వగైరా

కుష్ఠు, బొల్లి, సెగవాతగ్రపులు, గజ్జి, సవాయి వ్యాధులకు గ్యారంటీ గలిగిన చెటలాను ఉచితం కి. రెడ్డి అండ్ కో, (రిజిష్టర్డు) ప్రొప్రయిటరు కె. వి. శెట్టి, గోపాలపురం తూ॥ గో॥ జిల్లా

★ తోకచుక్క

నూతన యుగారంభ సూచకం.

1-8-1943 తేదీనాడు ఒక పెద్ద సూర్యగ్రహణంలో కలియుగంఅంత్యమై కృతయుగం-అంటే సత్యయుగం రాబోతున్నది అని వేశావని పుస్తకం వ్రాసి దేశంలో ఒక ఉద్రేకాన్ని లేగగొట్టింది. ఆ గ్రంధకర్త చెప్పిన ఉత్పాతాలు - రాజ్య క్షోభలు - యుద్ధాలు జరుగుతూనేవున్నవి.

మానవయుగాల కొలత - మానవ కాలమానంతోనే చేయాల కాబట్టి యుగవత్సరాలు దైవాబ్దాలుకావు అనే వేశావనివాదం సహేతుకంగా లౌకికంగావున్నది. అసలు 1942 పోయి 1943 వస్తే ఎట్లా ఏమార్పులేదో, ప్రభవాదివత్సర చక్రభ్రమణంలో ఏలాంటి విపర్యయంలేదో, అట్లే యుగాల మార్పులోకూడా తారుమారుచేసే మార్పులు వుండజాలవు. 1918 యుద్ధం, యీయుద్ధం కలిగించి, కలిగించబోయ్యే మార్పులకంటే యే యుగ అంతరంగూడ కలిగించలేవుగదా!

సూర్యగ్రహణం వున్నదా?

వేశావని కర్త 1-8-43 తేదీనాడు కలుగుతుందన్న సూర్యగ్రహణం కొన్ని కొత్తపంచాంగాల్లో లేదు. ఇదిచూచి అసలాయనను తిట్టిపోశారు. కొన్ని పంచాంగాలలో గ్రహణంవున్నా 'మనకు' కనుపించదన్నారు. కాబట్టి గ్రహణమున్నట్లే.

తోకచుక్క

ఇంతలోచల స్వీడెన్‌లో ఒక ఖగోళ పరిశోధకాలయంవారు 12-12-1942 నాడు ఒక పెద్ద తోకచుక్క పుట్టుకను గుర్తించినారు. ఇప్పుడిది యంత్రచక్షువుకే గోచరిస్తున్నది.

నాడి గ్రంధాలు - వేశావని.

అరవదేశంలో వ్యక్తుల జీవితాలను కొన్ని వందలఏండ్లనాడు వ్రాసిపెట్టిన 'నాడి' అను జాతకగ్రంధాలు చాలావున్నవి. ఇవి చాలవరకు అరవంలోనున్నవి. కుమార - గణేశ - సప్తఋషి - మార్కండేయ మొదలగునవి ప్రసిద్ధాలు. సంస్కృతంలో గూడ శుక్ర - బృహత్ - ధృవ నాడులు వున్నవి. ఈ నాడీగ్రంధాలలో యీ ధూమకేతువును గూర్చిన వివరాలు చాలా వింతగావున్నవి. ఈతోకచుక్క 8-1-43 నాడు కనుపించి, 12-1-43మొదలు పెద్దదగునని, యుగపురుషుడు పుట్టునని, కలియుగాంతం జరిగి, సత్యయుగం వచ్చునని వ్రాసి, వేశావని వాదాన్ని నిలుపుతున్నవి.

1. ధృవనాడి ప్రస్తుతయుద్ధం-తోకచుక్క.

దీన్ని క్రీ. శ. 500 లో సత్యాచార్యులు సంస్కృతంలో వ్రాశారు. ఇది

ప్రస్తుత యుద్ధాన్ని
జనపీడలు - క్షామం

యీ తోకచుక్కనుగూర్చి వ్రాసివున్నది. భగవానుని జన్మను వర్ణిస్తున్నది.

భగవానుడు వసంతకాలంలో విజయంచేస్తారు. దానికి పూర్వం అఖండంలో మహాక్షామం శ్వేత రాజ్యాలకు మహావిపత్తు సంభవిస్తుంది. రాజ కలహం రేగుతుంది.

2. కాకభుజందరు నాడి - కలియుగాంతం.

ఇది అరవంలోవున్నది. ఇది కలియుగారంభంలో, అనగా, క్రీ. పూర్వ 3102 సం॥లో వ్రాయబడినదట.

ఈనాడి విక్రమ 2000 సం. అనగా1942-43 కలియుగాంతంఅని వ్రాసింది. తర్వాతసూర్య నక్ష

ఆనే నూతనయుగం ఆరంభమౌతుంది. ఆ సమయంలో—1. ఒక వింత తోకచుక్క పుట్టుతుంది. 2. వుల్కాపాతాలుంటవి. 3. భూమి అక్షరేఖ మారుతుంది. 4. చంద్రబింబంలో కొన్ని మార్పులు కలుగుతవి. 5. శుక్రుడు భూమి సన్నిహితుడై రెండవ చంద్రుడుగా పరిణమిస్తాడు 6. ప్రచండతర భూకంపాలు కలుగుతవి 7. కొన్ని భూభాగాలు లుప్తమై కొన్ని దీవులు పైకులేచి - భూభాగం విస్తరిస్తుంది. 8. ఆహాన్సు 24 నుండి 30 గంటలగును. 9. నిమిషానికి 100 సెకండ్లు - గంటకు 100 నిమిషాలు అగును. 10. గ్రహకూటాలు మారుతవి. 11. వినాశకరమైన యుద్ధాలు రేగుతవి. 12. ఆధ్యాత్మికశక్తి ప్రబలమై హిందూదేశంలోనూతనమతం స్థాపింపబడుతుంది—అని వర్ణింపబడివున్నది.

నూతనయుగం

ఈనాడి నూతనయుగారంభం - రవి రాహు గురువులు ఒకే రాసిలోనికి వచ్చినప్పుడు జరుగుననుచున్నది. విష్ణుపురాణంలో పుష్యమీనక్షత్రం కర్కాటకంలోకి వచ్చినపుడు యీ యుగాంతరం అనివ్రాసివున్నది. దీనినే దివ్యజ్ఞాన సమాజ స్థాపకురాలు మదాంబ్లావట్‌స్కీ ఉదహరించివున్నది.

సూర్యగ్రహణం

ఈమార్పు 1-8-43 నాడు సూర్యగ్రహణంతో ప్రారంభ మగునట. రవి - బుధ - గురు - శనుల సంయోగం యీమార్పుకు మొదలు. ఈ గ్రహాలు 26-4-1942 నాడు శుక్ర - చంద్రులతో కలసి (నిరాయణం ప్రకారం) మేషంలో వుండినవి. శనిశాడు మకరంలో వుండినాడు.

గురు - శనులు మేషంలో కలుసుకోవడం శుభసూచికమని రఫీల్ గణితంలో గూడ చెప్పబడింది.

3. వినాయకనాడి - యుగపురుషుడు - తోకచుక్క.

ఇది అరవంలో వున్నది. ఇది ఇప్పుడు పుట్టబోయ్యే తోకచుక్కనుగూర్చి: 8-1-1943 నాడు పుట్టినా 12-1-43 నాడు చిన్నతోకతో కనుపించి అదిమొదలు ఎదిగి ఆకాశమంతా నైరృతి యీశాన్యంగా వ్యాపిస్తుంది. దీనితల కన్యారాసి తట్టుండి తోక మీనరాసివైపుకు వుండును. దాని తేజంనుండి లోకప్రవక్త - యుగపురుషుడు భూమికి దిగును.

ఈ ధూమకేతువే పాశుపత్ శంకరుడు. ఇట్లా కొన్ని వేల ఏండ్లనాడు వ్రాసిన పుస్తకాలలోని విషయం చాలవరకు సరిపోయింది. యిక యుగపురుషజననం కొరవ! ఇక దానికై నిరీక్షిస్తుందాం!

నెల్లూరు డి॥ ము॥ కోర్టులో

స్మాలు నెం. 216/42.

కామిశెట్టి సుబ్బరాయుడు వాది.

(1) పాపిశెట్టి రంగయ్య (2) ఆ సుబ్బరాయుడు (3) ఆ రమణయ్య (4) ఆ రామయ్య 3, 4 మైనర్లయి నందున, గార్డియన్ తండ్రి 1-వ ప్రతివాది (5) ఆ కోటమ్మ. ప్రతివాదు్లు.

ఈ నెంబరు 2-వ ప్రతివాదికే ఎన్నిపర్యాయములు నోటీసులు పంపినా జారీకాలేదు. అతనినోటీసుక్కగాను 25—1—1943 తేదీకి దావా వాయిదా వేయబడివున్నది. ఆరోజు వుదయం 10 గంటలకు 2-వ ప్రతివాది ఖుద్దునగాని, వకీలుద్వారాగాని, కోర్టువారిఎదుట హాజరుకాని ఎడల వారిపరోక్షముందు దావా తీర్మానించబడునని తెల్పనైనది.

నెల్లూరు 8-1-1943 } ఆర్. వి. గోవిందరావు, వాదివకీలు.

జోషీముఠా రైతుసంఘాలు

సర్వేర స్వాతంత్ర్య సంపాదనా ప్రతిరోధకసంఘాలే.

సర్వేర భారతస్వాతంత్ర్య సంపాదనకు ప్రతికూలురైన జోషీముఠావారు ఆంధ్రరాష్ట్రరైతుసంఘాన్ని బాధని స్వాతంత్ర్యప్రతిరోధక రైతుసంఘాలు ఏర్పాటుచేస్తున్నారుట. రైతులెవ్వరూ అట్టి సంఘాలలో చేరరాదని, జాతీయ విద్రోహానికి దోహదమివ్వరాదని హెచ్చరిక.

కొల్హాపూరు ప్రభుత్వ ఆఫీసులో ఒక బాంబు ప్రేలింది. అయితే ఎవరూ గాయపడలేదు.

షిరాలా - అరలూరు మధ్యమార్గంలో మనుగు చేసుకొనివచ్చి టపాబంట్రోతు వద్దనుంచి టపాసంచులు లాక్కొని పారిపోయారు.

కొల్హాపూర్‌లో పోలీసు రాజమందిర ప్రాంగణంలో బాంబు ప్రేలింది. శివాజీపేట చౌకులో మరో బాంబు ప్రేలింది. ఒకప్రాంత రైలు తగుల బెట్టబడింది.

సినిమా

బాడుగకు

గంధర్వాటాకీసు లిమిటెడ్, కావలి. ఇంజన్ డైనమో, ప్రొజక్టరు వగైరా యావత్తు పరికరములతోటి అమర్చబడి ప్రస్తుతం సినిమా ప్రదర్శనములు జరుపబడుతుండే మా తాలూకు సినిమాను తే 1-2-43 ది. లగాయతు అద్దెకు యివ్వబడును. వలయువారు 15-1-43 తేదిలోగా యీక్రింది చిరునామాకు వ్రాసి యేర్పాటు చేసికొనవచ్చును.

కావలి 1—1—43

పసుమర్తి సత్యనారాయణ, గౌరవ కార్యదర్శి.

ఆరోగ్యభవనము

దండువారివీధి : నెల్లూరు.

ఈచికిత్సాలయమున ఆయుర్వేద చికిత్సలు పంచకర్మ విధానముగా జరుపబడుచున్నవి. రోగులకు వసతి సౌకర్యములు గలవు. ప్రధానచికిత్సకులు పండిత వేటూరు శ్రీనివాసాచార్యులుగారు సలహాలను ఉచితముగ నిత్తురు.

యోగరత్నాకరము వెల రు 9 లనుండి రు 11 లకు హెచ్చింపబడినది.

శ్రీ రామకృష్ణమిల్సు

స్వదేశీ స్టోర్సు

ట్రంకు రోడ్డు నెల్లూరు.

నవనాగరికతననుసరించి బనారస్ - బెంగుళూరు పట్టుచీరలు, సరిగెవస్త్రాలు, ప్రింటు వాయిలు కొత్తరకం చీరలు, సిల్కుజాకెట్లు - షర్టింగులు, కోటింగులు, కోరినవన్నీ ఒకే వెలకు యిచ్చెదము. నమ్మకానికి మేము చిరపరిచితులము.

—రాయవరపు జగన్నాథం.

వి. వి. నాయుడు & సన్సు

బుక్ సెల్లెర్సు, నెల్లూరు. బ్రాంచి: ట్రంకురోడ్డులో

మా పుస్తకాలషాపుబ్రాంచిని, ట్రంకురోడ్డులో చతుర్వేదుల బిల్డింగులో స్థాపించినాము. మీకు కావలసిన అన్ని పుస్తకాలు మావద్ద దొరకును.

వి. వి. నాయుడు & సన్సు.

— పెద్దపండుగకు అల్లుళ్లు - ఆడపడుచులకు వస్త్రాలు పెట్టండి —

స్త్రీలను సౌందర్య దీప్తులుగజేసే చిత్రవర్ణముల అద్దకపుచీరెలు, గ్లాస్గో - మస్లిన్ - సరిగె - ధోవతులు, సిల్కుపంచెలు - చీరెలు మీకుకావలసిన వన్నీ దొరికే గొప్ప వస్త్రాలయం.

✻ భారతిమార్టు ✻

ట్రంకురోడ్డు నెల్లూరు.

వార్తావాహిని

"స్త్రీల మానరక్షణ జాతీయగౌరవ రక్షణతో తుల్యమైంది. కనుక ఎట్టి త్యాగానికైనా వెనుదీయక స్త్రీల మాన సంరక్షణకు పూనుకోవాలిసిందే"

—చీమూర్ సంఘటనల విషయమై, బహిరంగ విచారణ జరుగువరకు నిరాహారదీక్ష పూనిన ప్రొఫెసర్ భన్సాలీగారి సందేశం.

*

కాలిఫోర్నియా గవర్నర్ పదవికి జరిగిన ఎన్నికలలో, ఓటర్లు, ఎన్నికకు నిలవనివారికి ఓటు చేశారు. ఇట్టివారిలో క్రామెడ్ ష్టాలిన్‌కు 529 ఓట్లు వచ్చాయి.

★

ఈనాడు అమెరికాలో 50 లక్షలమంది సైనికులు, విమానశాఖలో 10 లక్షలమంది వున్నారు అని స్టిమ్సన్ అన్నారు.

★

కలకత్తాపై బాంబులుపడినది మొదలు, కలకత్తా నగరంనుంచి జనం ఖాళీచేస్తున్నారు. రైలు టిక్కట్లు దొరకడమే కష్టంగా వున్నదట.

*

మైకాధరలు పెంచినసే తప్ప, మైకాగనుల వారికి లాభంలేదుగావున ధరలు పెంచుటకు అంగీకరించవలెనని ప్రభుత్వమునుకోరారు గూడూరు మైకా సంఘంవారు.

★

చీమూరుకేసు అప్పీలులో 14 మందికి విధించిన మరణదండనను హైకోర్టువారు ఖాయం చేశారు. 6 గురి మరణదండనను యావజ్జీవ ద్వీపాంతరవాస శిక్షగా మార్చారు. 8 మందికి విధించిన శిక్షలను కొంత తగ్గించి, 9 మందిని విడుదలచేశారు.

★

మద్రాసులో అగ్గిపెట్టెలకరువు ఏర్పడింది. 50 పుల్లలపెట్టె 3 కాన్లు 60 పుల్లలపెట్టె 5 కానులకు అమ్ముతున్నారట.

*

"అఖిలభారత మహిళాసంఘం ఏపక్ష రాజకీయ పక్షానికీచెందిన శాఖకాదు" అని మద్రాసు శాఖ అధ్యక్షురాలు శ్రీమతి అమ్ముస్వామినాథన్ గారు ప్రకటించారు.

★

ఢిల్లీపత్రికలు హిందూస్థాన్ టైమ్సు, హిందూస్థాన్ అను రెంటికి, సత్యాగ్రహోద్యమానికి సంబంధించిన వార్తలు, సెన్సార్ నిమిత్తం అసిస్టెంటు ప్రెస్ అడ్వయిజరు గారికి, పత్రికలో ప్రచురించేదానికి ముందుగా పంపాలని మళ్లీ ఛీఫ్ కమీషనర్ ఉత్తర్వుచేశాడు.

★

ఇటీవల టర్కీ భూకంపం ఫలితంగా, 488 గురు మరణించారనీ, 125 మంది గాయపడ్డారని 2000 కుపైగా ఇళ్లు కూలిపోయాయని అంకారా రేడియో ప్రకటించింది.

★

సింహళానికి భారతకార్మికులు అవసరమట ఆ విషయమై భారతప్రభుత్వంతో సంప్రతింపులు సాగించుటకు సర్ బారన్ జయతిలకా ఇండియా వచ్చాడు. సింహళ - భారతదేశాలమధ్య వున్న సమస్యలన్నీ సక్రమంగా పరిష్కారం అయ్యేదాకా, భారతకార్మికులను సింహళం పంపుటకు భారతప్రభుత్వం అంగీకరించరాదు" అని ఆర్ సూర్యనారాయణగారు వ్రాస్తున్నారు.

★

జనవరి 1 తేదీనుంచి అమెరికాలో పత్రికలు వినవసంతు కాగితంఖర్చు తగ్గించాలని కంట్రోలు ఆర్డరు ప్యాసుచేయబడింది.

★

1941 డిసెంబరు 7- పెరల్ హార్బరు పైజపాన్ దాడిచేసిన రోజునుంచి 1943 జనవరి 1 తేదీవరకు 1286 జపాన్ విమానాలు పడ్డట్టున్నాయట.

అరెస్టులు - శిక్షలు

ఆంధ్రదేశంలో.

కాకినాడ సూర్యారావుపేట పోస్టాఫీసు లెటర్ బాక్సులో మండుచున్న గుడ్డపేలికను పడవేసినాడని ఒక గుంటూరుజిల్లా యువకుని కాకినాడ పోలీసులు అరెస్టుచేశారు.

భీమవరం దొమ్మీకేసు సందర్భంలో అరెస్టు చేయబడిన బి. సుబ్బరాజు, ఘటోత్కచుడు, షేక్ అలీ, మహంకాళి, రామచంద్రరాజు, వెంకటపతిరాజు, నారాయణరాజు ప్రభృతులకు జైలు శిక్షలు, కొరడాదెబ్బల శిక్షలుకూడా విధించారు.

గుంటకల్ - కొత్తాల స్టేషన్లమధ్య గూడ్సు బండిని పడకొట్టినకేసు సందర్భంలో, సరియైన సాక్ష్యం లేనందున ముద్దాయిలందరిని విడుదల చేస్తూ, ఒకనికిమాత్రం గూడ్సుబండిలోని సామగ్రిని లూటీచేసినందుకు 5 సం॥లు శిక్ష, రు 1000 జరిమానావిధించారు.

తెలచేరిలో, పబ్లిక్‌ప్రాసిక్యూటర్‌గా పనిచేసిన శ్రీ ఎల్. ఎస్. ప్రభుగారిని డిటెన్యూగా తీసుకువెళ్లారు వేలూరుకు.

ఇతర రాష్ట్రాలలో.

బొంబాయికి 10 మైళ్ల దూరంలోవున్న ననాద్‌లోని గుజరాత్ విద్యాలయంకు నిప్పు పెట్టారు. ఐతే మంటలు త్వరగా చల్లార్చబడెను.

బోరిబందర్‌లో ఒక బాంబుప్రేలుడు ఫలితంగా 7 గురికు గాయలు తగిలినవి.

లేడీ జంషెడ్జీరోడ్‌లోని ఒక పోస్టాఫీసు తగులబెట్టటానికి ప్రయత్నంచేసిన యువకులు, అక్కడ కాపలావున్న పోలీసుజవాన్ను కొట్టారు. ఆఫీసులోకి సోడాబుడ్లు విసిరారు. అదనపు పోలీసులు వచ్చేసరికి వారంతా పారిపోయారు. ఈసందర్భంలో 20 మందిని అరెస్టుచేశారు.

కొల్హాపూర్ సిటీలో మూడుచోట్ల బాంబులు ప్రేలాయి. అందు ఒకటి సెంట్రల్ జైలు కాంపౌండులోను, మరొకటి కొల్హాపూర్ బ్యాంకుదగ్గర పడ్డాయి. ఒకర్ని అరెస్టుచేశారు.

సూరత్ దగ్గర హాలోల్ మామ్లత్‌దార్ కోర్టులో బాంబుప్రేలింది. ఇంటికప్పు, ఒకగోడ నష్టపడ్డాయి.

భావనగర్ పోస్టాఫీసులో బాంబుప్రేలుడు ఫలితంగా ఒక పోస్టుబంట్రోతు గాయపడ్డాడు. పాలన్‌పూర్ హైస్కూలు ఆవరణలోనూ బాంబుప్రేలింది.

మొరాదాబాద్‌దగ్గరలోవున్న మహ్బూద్యా రైల్వేస్టేషన్‌కు నిప్పుపెట్టారు. 2 తేది అర్థరాత్రివేళ.

కైరాజిల్లాలోని లింబ్సీపోస్టాఫీసు తగులబెట్టారు. వాసద్ రైల్వేస్టేషన్‌వద్ద ఒకబాంబు ప్రేలింది. బరోడాలో హైస్కూలువద్ద ఒక ప్రేలని బాంబును పోలీసులు తీసుకున్నారు. ఢిల్లీగేట్ బయటవున్న పోస్టాఫీసువద్ద ఒకబాంబు ప్రేలింది.

అహమ్మదాబాదులో టీకాలువేసే యినస్పెక్టరుఆఫీసుమీద బాంబు విసిరారు. అయితే నష్టమేమీలేదు.

కైరాజిల్లాలో రెండు గ్రామచావిడులు తగులబెట్టబడ్డాయి. నాడియాడిలో ఇన్‌కంటాక్సు ఆఫీసుకు, 35 గురు యువకులు, ముసుగులు వేసుకువెళ్లి, నిప్పుపెట్టి, పోలీసులువచ్చేలోగా పరుగెత్తుకెళ్లారు.

కానేటప్పుడు
ట్రేడ్ మార్కు
గమనింపుడు
జామ్ ఆయిల్
వివిధరకముల నొప్పులకును, బాధలకును.
అన్నిచోట్ల అమ్మబడును.
అమర్‌బెండ్. శోభాబెండ్ P.T. మదరాసు.

AMRUTANJAN Ltd. RINGWORM OINTMENT BOMBAY, MADRAS, CALCUTTA

అమృతాంజనంవారి
తామర మందు
సకల విధములైన చర్మ వ్యాధులను రెండేపూతలతో నిర్మూలము చేయును
అమృతాంజన్ లిమిటెడ్, మద్రాసు, బొంబాయి.

BABA SPORTS COMPANY
TRUNK ROAD - NELLORE.
Agents for **PHILIPS RADIOS,**
Dealers in Electrical & fancy goods etc.,
Manager:
PATTI RANGIAH CHETTY.


మునిపుంగవుని మహామహిమ.
రు 5000 బహుమతి
24 ఘంటలలో మీరు యౌవనులు కావచ్చును.
"గోల్డన్ పిల్సు" అత్యద్భుతమైన శాస్త్రపరిశోధన. దీనిని సేవింప మొదలుపెట్టిన 24 గంటలలోనే 15 సం॥ల చిన్నవారగుదురు. ఐశ్వర్యమును కలిగించును. దేహదార్ఢ్యము, శక్తి ఏర్పడును. నీరసము, జ్ఞాపకశక్తి తగ్గుట, నిద్రపట్టకుండుట, మానసిక శారీరకబలహీనత మున్నగువాటివలన బాధపడుచుండిన మీకు క్రొత్త ఆశవున్నది. ప్రసిద్ధిగాంచిన యీమందు మీకు యౌవన చతుర్యమునిచ్చును. దీని అద్భుతప్రభావమును స్వీట్జర్లండులో మొక్కలపైనను, చెట్లపైనను వాడిచూచిరి. వాడినఆకులు గూడ మళ్లీ మామూలురంగుకువచ్చినవి. దీనిని సేవించిన ముఖలావణ్యము అవయవసౌష్టవము నాటికి నాడు కెట్టధికమగును. వెంటనే "గోల్డన్ పిల్సు" సేవింప మొదలిడుడు. మందు సేవించుటకు ముందు మీ తూనికచూచి తర్వాత వారముతాలి కేడా గమనించండి.
హెచ్చరిక:- మా అద్భుతపరిశోధనలో ప్రభావములేదని ఋజువుచేయు రెవరికైనను రు 5000 లు రొక్కము బహుమతి యొసంగబడును. స్త్రీ పురుషుల్ప్రేమ విజృంభించుటకు యింతకంటె వేరెవ్వి లేవు.
30 దినాలు సీసా 5—0—0
15 దినాలు ,, 3—0—0
డా॥ ఎ. సాంబమూర్తి, చికాకోలు.

శుభవార్త
నేను రాజమండ్రిలో వసతిగనుండవలసివచ్చినది. ప్రజలందరియొక్క సౌకర్యము నిమిత్తము ఫార్మసీనికూడా రాజమండ్రిలోనే వుంచుట మంచిదని తలచి రాజమండ్రిలో నొక పెద్దభవనమును నిర్మించి ఫార్మసీ కార్యస్థానమును బెజవాడనుండి రాజమండ్రికి మార్చితిమి. బెజవాడలోకూడ పెద్ద బ్రాంచి యున్నది. కనుక యికముందు వ్రాయుజాబులను -
డాక్టర్ శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రి అండ్ సన్సు
రాజమండ్రి : (M. S. M. Ry.)
అనెడి అడ్రసునకు వ్రాసినయెడల అన్నివిధముల సౌకర్యముగ నుండగలదు.
ఇట్లు,
డాక్టర్ శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రి.



— 1943 జనవరి 7 వ తేదీని ఈ దిగువ కేంద్రాలలో —

మద్రాసు	... పారగన్ టాకీస్	కర్నూలు	... శ్రీధర టాకీస్
బెజవాడ	... శ్రీ సరస్వతీ పిక్చర్ పాలెస్	విజయనగరం	... శ్రీకృష్ణసినీమా
సికింద్రాబాదు	... రాజేశ్వరీటాకీస్		
కాకినాడ	... ది మెజస్టిక్ సినిమా		
రాజమండ్రి	... అయా టాకీస్		
గుంటూరు	... బాంబే టాకీస్		
బళ్లారి	... రాయల్ పిక్చర్ పాలెస్		
నెల్లూరు	... శ్రీ వినాయక సినిమా		

1943 జనవరి 14 వ తేదీని

మచిలీపట్టణం ... మినర్వాటాకీస్
విశాఖపట్టణం — పూర్ణాథియేటర్

మీ స్థలంలో కూడా - ఎదురుచూడండి.

నాగయ్య నటించిన చిత్రము: డైరెక్టర్: కె.వి.రెడ్డి B.Sc.Hons.

రంధ్రాన్వేషి

(మొదటిపేజి కొరకు)

పోతన గ్రంధరచనాదృశ్యం - 'సైపులు' - 'మిక్సర్సు' అంతంగా కుదిరి, చిత్ర సర్వతో ముఖ [illegible] త్వానికి సహాయపడుతున్నవి.

నటకులు:

నాగయ్యగారు అసలు పోతనైనారు. అన్ని శాస్త్ర కోవిదుడైన భాగవతోత్తముని బాగా అర్థంచేసుకొని, తానే పోతనై మెలిగినాడుగాని నటించలేదు. పద్యాలు అర్థపూర్ణంగా చదివినారు. ఫిలింకంతా గానం వినదేలయినా వెగటు పుట్టలేదు.

శ్రీనాథుడు ఎవరో గౌరీపతిశాస్త్రి అట! నిజంగా చాలా దర్పంగా చేశారు. శ్రీనాథుని సూక్తిని కథలన్నీ చదివి భావించుకొన్న రూపం కండ్లకు కట్టినట్లు ప్రత్యక్షమైనాడు. నటన సహజమైంది. కంఠధ్వని గంభీరం. కవిసార్వభౌమునికి అనువైన రాచరికపు నడకలు బాగా ప్రదర్శించినాడు. ముఖ్యంగా రాజుకు పోతన అంకితం యివ్వనన్న దృశ్యం - ఇంట ఒక్కొక్క తని కేసగొట్టబడుచుకొని చేసిన ఉపన్యాసం షేక్స్పియర్ 'బ్రూటస్' పాత్ర జ్ఞాపకానికి వచ్చింది. అతిరాత్రి నాగయ్య దీనిని ప్రతిఘటించను చేసిన సరళభావము - నటనలు 'ఆంటోనియో' జ్ఞాపకానికి తెచ్చినవి. ఇక్కడ కవి, నటులు, దర్శకుడు, ఛాయాగ్రాహకుడు, అందరూ తమ కళలకు ఉన్నత శిఖరానికి తీసుకొని పోయినారు. సిద్ధ లక్ష్మి - కొత్తదైనా మహాస్త్రీగా నటించింది. ఫిలింకు జీవం యీమె పాత్రే - ఇక నటన కదిలించివేసింది. పాట ముగలచేసింది. ఈమెను ఫిలింలో నవరస ఒకే పోషకు రాలిక కాకుండ మార్చివుంటే బాగుండేది.

తక్కిన నటకులు - రాజు, (హాస్య [illegible]) భార్య, శ్రీనాథపుత్రిక (మాలతి) మల్లన యథోచితంగా నటించారు.

ఈ సర్వాంగ సుందరమైన ఫిలింను సృష్టించినందుకు వాహినివారు ప్రశంసాపాత్రులు. వారి కౌలమానానికి ఇందు మెరుగుపెట్టినారు. యిది పండితపామరులకు అందరకు నచ్చగలదు.

టర్కీలో నిర్బంధబడిన మాతన తెలపన్ను చెల్లించని యువకులందరిని, "హిట్లరుకే సమర [illegible] శాస్త్రీనాగిని [illegible]

"చలికాలం గడచిపోగానే తిరిగి జర్మన్ సేనలు దైర్రయాత్ర సాగించుతాయి" అని హిట్లర్ చెగెల్చారు.

నూతనసంవత్సర బిరుదులు ప్రకటించనందున పత్రికలపై ఆగ్రహపడి, ప్రభుత్వప్రకటనలు, వార్తలు మొదలగునవి కొనిపోవుటకు ఆయా పత్రికావిలేఖరులకు కల్పించబడియున్న సౌకర్యాలను రద్దుచేసింది మద్రాసుప్రభుత్వం ఒక్క కలం పోటుతో, అడ్వర్టయిజమెంట్లుకూడా రద్దుచేశారు.

నమ్మకమయిన నగలవర్తకులు

గుండాల పేరారెడ్డి

చిన్నబజారు - నెల్లూరు.

మీకు కావలసిన నగలు సిద్ధముగా తయారు చేయబడి యున్నవి. లేనివి అర్డరుయిస్తే వెంటనే చేసి యివ్వబడును.

జమీన్ రైతు పత్రిక

సంవత్సరం చందా రు 4—0—0

అర్థ సంవత్సరానికి 2—4—0

పక్షవాతమునకు-

ఎంతకాలంనుంచి ఉన్నా సరే!
ఎంత తీవ్రంగా ఉండినా సరే!
కాళ్లచేతులు క్షీణించిపోయినా సరే!
ఈమందు వాడిన అమోఘంగా పని చేయును. పక్షవాత రోగులు వెంటనే యీమందును ఉపయోగించి ఈవ్యాధినుండి విముక్తులుగండి.

వారం మందు 5—0—0

డాక్టరు బొమ్మా కేశవులు,
(పక్షవాత స్పెషలిష్టు) సంతపేట - నెల్లూరు.

మేలురకం వక్కలతో

శ్రీ కామాక్షి [illegible]

సుగంధ వక్కపొడి

అన్నిచోట్ల ఏజెంట్లు కావాలె.

ప్రభాత్ ఇండస్ట్రియల్సు,
ట్రంకురోడ్డు - నెల్లూరు.

Printer, Publisher, & Editor, N. V. Rama Naidu, Zamin Ryot Power Press, 168 Dandavari St, Nellore (S. I.)